ఎస్ఎఫ్ఎస్ విద్యార్థులను అభినందించిన కలెక్టర్

జాతీయస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తున్న కలెక్టర్

రఘునాథపాలెం, జనవరి 17: జాతీయస్థాయి సెస్ఫెయిర్‌కు ఎంపికైన ఖమ్మం నగరం బల్లేపల్లి ఎస్ఎఫ్ఎస్ స్కూల్ విద్యార్థులను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అభినందించారు. పాఠశాలకు చెందిన టీ సత్యసాయి, సీహెచ్ యశ్వంత్‌లు ఈ నెల 7 నుంచి 9వ తేదీ వరకు మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో జరిగిన రాష్ట్రస్థాయి సైన్‌ఫెయిర్‌లో పాల్గొని ట్రాన్స్‌పోర్ట్ అండ్ కమ్యునికేషన్ సబ్ తీమ్ విభాగంలో స్మార్ట్ కార్ అండ్ కమ్యునికేషన్ పేరుతో ప్రాజెక్టును ప్రదర్శించి రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి గెలుసుకున్నారు. అంతేకాక పాండిచ్చేరిలో జరిగే జాతీయస్థాయి సైన్స్ ఫెయిర్‌కు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను శుక్రవారం కలెక్టర్, డీఈవో సోమశేఖరశర్మ అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ రాజారెడ్డి పాల్గొన్నారు.

సైన్స్ టాలెంట్ టెస్ట్‌లో హార్వెస్ట్ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల యాజమాన్యం

ఖమ్మం అర్బన్, జనవరి 17: ఖమ్మం నగరంలోని హార్వెస్ట్ పాఠశాలకు చెందిన విద్యార్థులు డాక్టర్ ఏఎస్‌రావు అవార్డ్ కౌన్సిల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్‌లో ఉత్తమ ప్రతిభ కనబర్చారని కరస్పాండెంట్ పోపూరి రవిమారుత్ తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలకు చెందిన 9, 10వ తరగతి విద్యార్థులు పాల్గొనగా 43మంది ఎంపికైతే వారిలో 9మంది తమ పాఠశాల విద్యార్థులేన్నారు. విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ పార్వతిరెడ్డి అభినందించారు.

ఖమ్మం జిల్లా టీఎన్‌జీవోస్ కమిటీ ఎన్నిక

అధ్యక్ష, కార్యదర్శులకు నియమకపత్రాన్ని అందజేస్తున్న రాష్ట్ర నాయకులు

ఖమ్మం, జనవరి 17: ఖమ్మం జిల్లా టీఎన్‌జీవోస్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా గుంటుపల్లి శ్రీనివాసరావు, కొణిదెన శ్రీనివాస్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా టీజీవో జిల్లా ఉపాధ్యక్షుడు యం.సతీశ్ వ్యవహరించారు. జిల్లా నూతన కమిటీ అసోసియేట్ అధ్యక్షులుగా కొమరగిరి దుర్గాప్రసాద్, కోశాధికారిగా వల్లపు వెంకన్న, ఉపాధ్యక్షులుగా ఎర్రా రమేశ్, బానోత్ శ్రీధర్ సింగ్, సగ్గుర్తి ప్రకాశ్‌రావు, బదావత్ కిరణ్‌సింగ్, ఎస్.లలితాకుమారి, సహాయ కార్యదర్శులుగా తాళ్లూరి శ్రీకాంత్, భూసా చంద్రశేఖర్, యాకుబ్‌పాషా, ఏలూరి హరికృష్ణ, శీలం రాధికారెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా పెద్దనేని రాధాకృష్ణ, పబ్లిసిటీ సెక్రటరీగా ఎర్రమల్ల శ్రీనివాసరావు, ఆఫీస్ సెక్రటరీగా టీ.రవీంద్రబాబు, స్పోర్ట్స్ సెక్రటరీగా సాయి కృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులుగా ఎండీ అస్లాం, ఎస్.విజయ్, డి.నాగరాజు, ఇ.రవిచంద్ర, ఎస్‌కే. రహీమ్ ఖాన్, వాసాల శ్రీను, బి.నాగలక్ష్మి ఎన్నికయ్యారు.

ఈ ఔషధి పోర్టల్‌లో అప్‌డేట్ చేయాలి

ఖమ్మం సిటీ, జనవరి 17: జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లోని మందుల నిల్వలు, సరఫరా ప్రక్రియను ఈ- ఔషధి పోర్టల్‌లో ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసి రోగులకు ఇబ్బంది కలుగకుండా చూడాలని ట్రైనీ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ అన్నారు. శుక్రవారం ఖమ్మం ఐడీవోసీలో నిర్వహించిన ఫార్మాసిస్ట్‌ల వర్క్‌షాప్‌నకు హాజరై మాట్లాడారు. ప్రజల ఆరోగ్యం పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్యాధికారి నుంచి కిందిస్థాయి సిబ్బంది వరకు బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. డీఎంహెచ్‌వో డాక్టర్ కళావతిబాయి మాట్లాడుతూ ఫార్మాసిస్ట్‌లు దవాఖానాల్లో మందుల కొరత లేకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. కార్యక్రమంలో డీసీహెచ్ఎస్ డాక్టర్ కేసగాని రాజశేఖర్‌గౌడ్, డాక్టర్ చందూనాయక్, డాక్టర్ వెంకటరమణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్సై రామారావు చొరవతో యువకుడికి కృత్రిమ చెయ్యి

కారేపల్లి, జనవరి 17: ప్రమాదంలో చెయ్యి కోల్పోయి అవస్థలు పడుతున్న ఆదివాసీ యువకుడికి గతంలో కారేపల్లి ఎస్సై గా పనిచేసి ప్రస్తుతం టాస్క్‌ఫోర్సు ఎస్సైగా పనిచేస్తున్న పుష్పాల రామారావు కృత్రిమ చెయ్యి ఏర్పాటు చేయించి తన సేవాతత్పరతను చాటుకున్నారు. కారేపల్లి మండలం టేకులగూడెం గ్రామానికి చెందిన గొగ్గెల మహేందర్ గతేడాది విద్యుదఘాతానికి గురై ఎడమ చేయి పోగొట్టుకున్నాడు. ఈ విషయాన్ని ఎస్సై పుష్పాల రామారావు దృష్టికి టేకులపల్లి చెందిన గుమ్మడి సందీప్ తీసుకొచ్చారు. దీంతో స్పందించిన ఎస్సై రోటరీక్లబ్ ఆఫ్ జూబ్లీహిల్స్‌ను సంప్రదించి యువకుడికి ఖరీదైన బ్యాటరీసాయంతో పనిచేసే కృతిమ చేతిని ఈనాలి ఫౌండేషన్ గురువారం హైదరాబాద్‌లో అమర్చారు. కృతిమ చేతిని అమర్చటానికి అవకాశం కల్పించిన ఎస్సై పుష్పాల రామారావు, క్యాంపు కోఆర్డినేటర్ శ్రీనిధిలకు బాధిత యువకుడు, గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలు సేకరించాలి

బోనకల్లు: సర్వేను పరిశీలిస్తున్న డీపీవో ఆశాలత, వేంసూరు: సర్వేను పరిశీలిస్తున్న ఆర్డీవో రాజేందర్, కారేపల్లి: సర్వేను పరిశీలిస్తున్న డీఎల్‌పీవో రాంబాబు

లబ్ధిదారుల ఎంపిక పరిశీలనలో డీపీవో ఆశాలత
మండలాల్లో సర్వేను పర్యవేక్షించిన అధికారులు

బోనకల్లు/ మధిర రూరల్/ కారేపల్లి/ పెనుబల్లి/ వేంసూరు, జనవరి 17: లబ్ధిదారుల ఎంపికలో అర్హులనే గుర్తించాలని, ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలు సేకరించాలని డీపీవో ఆశాలత సూచించారు. బోనకల్లు మండలం జానకీపురంలో జరుగుతున్న సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక సర్వేను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమాదేవితోనూ, సర్వే సిబ్బందితోనూ ఆమె మాట్లాడారు. సర్వేను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నిబంధనలకు అనుగుణంగా లబ్ధిదారులను గుర్తించాలని సూచించారు. ఇదే మండలంలోని పలు గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా వంటి పథకాల లబ్ధిదారుల ఎంపిక సర్వేను తహసీల్దార్ అనిశెట్టి పున్నంచందర్ కూడా పరిశీలించారు. సర్వే అధికారులు ప్రతి ఇంటికీ వెళ్లి దరఖాస్తుదారుల పూర్తి సమాచారాన్ని సేకరించాలని సూచించారు. అనర్హులను అర్హులుగా గుర్తిస్తే చర్యలు తప్పవని అన్నారు. అలాగే, మధిర మండలం దెందుకూరు చేపట్టిన సర్వేను తహసీల్దార్ రాంబాబు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, కారేపల్లి మండలం ఎర్రబోడులో జరిగిన సర్వేను డీఎల్‌పీవో రాంబాబు, తహసీల్దార్ సంపత్‌కుమార్, ఎంపీడీవో సురేందర్, వేంసూరులో జరిగిన సర్వేను కల్లూరు ఆర్డీవో రాజేందర్, తహసీల్దార్ ఎంఏ రాజు, పెనుబల్లి మండలం టేకులపల్లిలో జరిగిన సర్వేను ఆర్ఐ భాస్కర్‌రావు తదితరులు పరిశీలించారు.

బోనకల్లు: సర్వేను పరిశీలిస్తున్న తహసీల్దార్ పున్నంచందర్, పెనుబల్లి: టేకులపల్లిలో సర్వే చేస్తున్న అధికారులు, మధిర రూరల్: దెందుకూరులో అధికారులు

పాఠశాల భవన నిర్మాణాలకు శంకుస్థాపన

పిల్లలతో కలిసి హాజరైన సీపీ సునీల్‌దత్

ఖమ్మం వ్యవసాయం, జనవరి 17 : పేద విద్యార్థులకు ఉన్నతమైన విద్యను అందించే లక్ష్యంతో కొనసాగుతున్న శ్రీ కృష్ణప్రసాద్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన జరిగింది. పాఠశాల అభివృద్ధికి ముందుకొచ్చిన విర్తాస్ ఫౌండేషన్ టీం లీడర్స్ కృష్ణ ఏదుల, శ్రీనివాస్, సుబ్బారావు, అవిజిత్‌శర్మ, అరుణతో కలిసి స్కూల్ చైర్‌పర్సన్ నిష్ణాశర్మ, సీపీ సునీల్‌దత్ శంకుస్థాపన చేశారు. ప్రైమరీ విద్యార్థుల తరగతి భవనం శిథిలావస్థలో ఉండటంతో సామాజిక సేవలో భాగంగా స్కూల్ చైర్‌పర్సన్ చొరవతో విర్తాస్ ఫౌండేషన్ సౌజన్యంతో నూతన భవనాలను నిర్మిస్తున్నట్లు ఫౌండేషన్ సభ్యులు తెలిపారు. విద్యార్థులకు బ్యాగ్‌లు, టిఫిన్‌బాక్సులు అందజేశారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ నర్సయ్య, సుశీల్‌సింగ్, ఆర్ఐ కామరాజు, సురేష్, స్కూల్ ప్రిన్సిపల్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

రేపు ఆత్మగౌరవ యాత్ర

ఖమ్మం, జనవరి 17: మానుకోటలో ఆదివారం జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఆత్మగౌరవ యాత్రను జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమామకారుల రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కేవీ కృష్ణారావు పిలుపునిచ్చారు. శుక్రవారం నగరంలోని అమరవీరుల స్థూపం వద్ద జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో నాసరయ్య, నరేందర్, ఉమాయాదవ్, వరలక్ష్మిచ సతీష్, రాజేంద్రనాయక్, నాగేశ్వరరావు, భాస్కర్ రెడ్డి, అనంతలక్ష్మి, స్వరూపరెడ్డి, ధనలక్ష్మి, జయ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

టూరిస్ట్ స్పాట్‌గా అర్బన్‌పార్కు అభివృద్ధి

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మాట్లాడుతున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రఘునాథపాలెం, జనవరి 17 : వెలుగుమట్ల అర్బన్ పార్కును టూరిస్ట్ స్పాట్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌తో కలిసి ఖమ్మం నగర శివారులోని వెలుగుమట్ల అర్బన్‌పార్క్‌ను సందర్శించారు. పార్క్ అభివృద్ధి ప్రణాళికను మంత్రి పరిశీలించి, కలెక్టర్, అధికారులతో కలిసి సమీక్షించారు. రాబోయే వర్షాకాలంలోపు టూరిస్ట్ స్పాట్‌గా తయారు చేయాలన్నారు. నగర పరిధిలో 5వందల ఎకరాల్లో పార్క్ ఉండటం నగర ప్రజల అదృష్టంగా పేర్కొన్నారు. జిల్లా అటవీశాఖ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్, మేయర్ నీరజ, డీసీసీబీ చైర్మన్ దొంగపాటి వెంకటేశ్వరరావు, ట్రైనీ కలెక్టర్ రుత్విక్ సాయి, డీఆర్‌డీవో సన్యాసయ్య, ఆర్డీవో నర్సింహారావు, కార్పొరేటర్లు మలీదు వెంకటేశ్వర్లు, కమర్తపు మురళి పాల్గొన్నారు.

పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ఖమ్మం, జనవరి 17: ఖమ్మం 3వ డివిజన్ బల్లెపల్లి జయనగర్‌కాలనీలో ఎల్ఆర్ఎస్ నిధులు రూ.2 కోట్లతో చేపట్టిన సైడ్ డ్రైన్ నిర్మాణం, ఖమ్మం ఇల్లెందు ఆర్అండ్‌బీ రోడ్డు నుంచి ఎస్సీ కాలనీ చర్చి వరకు జయనగర్ కాలనీలో రోడ్డు పురోగతి పనులు, టీయూఎఫ్ఐడీసీ నిధులు కోటీ 25లక్షలతో 3వ డివిజన్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మేయర్ నీరజ, డీసీసీబీ చైర్మన్ వెంకటేశ్వరరావు, ఆర్డీఓ నర్సింహారావు, ఆర్అండ్‌బీ ఈఈ యుగంధర్‌రావు, కార్పొరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలకు అందుబాటులో ఇసుక

ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు

మామిళ్లగూడెం/మధిర, జనవరి 17 : ఖమ్మం రెవెన్యూ డివిజన్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇతర ప్రభుత్వ పథకాల అభివృద్ధి పనులకు అవసరమైన ఇసుక అందుబాటులో ఉందని ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి జి.నర్సింహారావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధిర నియోజకవర్గం పరిధిలోని ఇసుక రీచ్‌ల ద్వారా ప్రభుత్వ పథకాలు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం, ఇతర ప్రభుత్వ నిర్మాణాల కోసం వినియోగించుకోవాలని సూచించారు. మధిర మండలంలోని బుచ్చిరెడ్డిపాలెం, చిలుకూరు, ముదిగొండ మండల పరిధిలోని పెద్దమండవ, గంధసిరి, చింతకాని మండలంలో చిన్నమండవ, తిమ్మినేని పాలెం, బోనకల్ మండలంలో కలకోట, బ్రాహ్మణపల్లి, రాయన్నపేట, మోటమర్రి, ఎర్రుపాలెం మండల పరిధిలో తక్కెళ్లపాడు, సకినవీడు, రాజులదేవరపాడు, మీనవోలు గ్రామాల పరిధిలో ఇసుక అందుబాటులో ఉందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు, ప్రభుత్వ కాంట్రాక్ట్ పనులు చేసే వారు తమకు అవసరమైన ఇసుక కోసం స్థానిక మండల తహసీల్దార్‌కి దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తులు చేసిన వారికి కూపన్లు మంజూరు చేసి ఇసుకను అందిస్తారని తెలిపారు. దరఖాస్తులు చేసే వారు మున్సిపాలిటీ, గ్రామ పంచాయతీ నుంచి ఇంటి నిర్మాణ అనుమతిపత్రం, ప్రతి క్యూబిక్ మీటర్ ఇసుకకు డీడీని సంబంధిత తహసీల్దార్ పేరున తీసి దరఖాస్తులను అందించాలని తెలిపారు. ప్రభుత్వ కాంట్రాక్ట్ పనులకు సంబంధించిన పనులు చేసే వారు వర్క్ ఆర్డర్‌తోపాటు డీడీని తీసి దరఖాస్తులు చేయాలన్నారు. ఇసుక అవసరం ఉన్నవారు రవాణా ఖర్చులు, హమాలీ ఖర్చులను సొంతంగా భరించాలని పేర్కొన్నారు.

మహిళలు వ్యాపారాలు చేసి ఆదాయాన్ని పెంచుకోవాలి

కారేపల్లి, జనవరి 17: మహిళలు వ్యాపారాలు చేసి ఆదాయాన్ని పెంచుకోవాలని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సన్యాసయ్య అన్నారు. శుక్రవారం కారేపల్లిలోని సెర్ప్(ఐకేపీ) కార్యాలయంలో ఐకేపీ, జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం సిబ్బందితో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. స్వయం సహాయ మహిళలతో కాటిల్, పౌల్ట్రీ షెడ్స్ స్థాపించి సంఘాల ఆర్థికాభివృద్ధికి కృషి చేయాలన్నారు. అనంతరం స్త్రీ టీస్టాల్‌ను సందర్శించి వ్యాపార వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈజీఎస్ కార్యాలయాన్ని సందర్శించి ఆత్మీయ భరోసా వివరాలను తెలుసుకున్నారు. డీఆర్‌డీఓ వెంట ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్ రమేశ్, ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, సీసీ పగడాల పుష్ప, భూక్యా చైతన్య, తుమ్మలపల్లి అనిల్, సోందు, గౌసియా పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు సంద్ర పరామర్శ

సత్తుపల్లి, జనవరి 17: సత్తుపల్లి మాజీఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య శుక్రవారం కల్లూరు మండలంలో పర్యటించి పలుకుటుంబాలను పరామర్శించారు. తొలేత పెద్ద కోరుకోండి గ్రామానికి చెందిన తడికమల్ల సురేశ్, తోటపల్లి కిశోర్, వెన్నవల్లి గ్రామానికి చెందిన నల్లగొర్ల పుల్లయ్య, వెంకటాపురం గ్రామానికి చెందిన వినుకొండ ఆంథోనమ్మ, వేంసూరు గ్రామానికి చెందిన తక్కెళ్లపాటి సీతారామయ్య ఇటీవల మృతిచెందారు. విషయం తెలిసిన మాజీ ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య శుక్రవారం మృతుల ఇంటికెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, నాయకులు కంచెపోగు చిట్టిబాబు, పుల్లయ్య, హనుమంతరావు, అచ్చయ్య, వరదబోయిన తిరుపతిరావు, ఉప్పు సుబ్బారావు తదితరులు ఉన్నారు.

శ్రీకృష్ణ దేవరాయల పాలన నేటికీ ఆదర్శం

ఖమ్మం, జనవరి 17: తెలుగుజాతి గర్వించదగ్గ మహోన్నత వ్యక్తి శ్రీకృష్ణదేవరాయలు అని, ఆయన పరిపాలన దక్షత నేటికీ ఆదర్శనీయమని మున్నూరుకాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకుడు గుండాల కృష్ణ కొనియాడారు. శ్రీకృష్ణ దేవరాయలు జయంతి సందర్భంగా మున్నూరు కాపు సంక్షేమ సంఘం అడహక్ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మంలో ఆయన విగ్రహానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు కొత్తా సీతరాములు, శ్రీహరి, నాసరయ్య, నరేందర్, రాపర్తి రాజా, మాటేటి రవి, నరేష్, మోహన్‌నాయుడు, జీవీవీఎల్ పాల్గొన్నారు.

వాహనాలను వేగంగా నడపొద్దు

కొణిజర్ల, జనవరి 17: వాహనాలను అతివేగం నడుపవద్దని వైరా ఏఎంవీ ఇన్‌స్పెక్టర్ ఎన్.రవిచందర్ అన్నారు. రోడ్డు భద్రత మహోత్సవాల సందర్భంగా శుక్రవారం కొణిజర్లలో ఆటో డ్రైవర్లు, యూనియన్ సభ్యులకు అవగాహన సదస్సు నిర్వహించారు. నిధానమే మనకు రక్షణ అని ప్రతిఒక్క వాహనదారుడు గమనించాలన్నారు.

ఎల్ ఆర్ఎస్ ఫీజులు చెల్లించాలి

వైరాటౌన్, జనవరి 17: ఎల్ఆర్ఎస్‌కు 3,516 దరఖాస్తులు రాగా ఇప్పటి వరకు 1,485 దరఖాస్తులను పరిశీలించామని వీరందరూ ఎల్ఆర్ఎస్ ఫీజు చెల్లించాలని సెల్ ఫోన్స్‌కు సమాచారం అందించామని మున్సిపల్ కమిషనర్ సీహెచ్ వేణు, టౌన్ ప్లానింగ్ అధికారి ఇటికల భాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. 261 దరఖాస్తుదారులు సరైన వివరాలు, దస్తావేజులు సమర్పించకపోవడంతో వారికి సమాచారం ఇచ్చామన్నారు.

నగరంలో మాజీ మంత్రి పువ్వాడ పర్యటన

గొల్లగూడెం ఈద్గాలో ఇస్తెమాకు హాజరైన పువ్వాడ అజయ్‌కుమార్

ఖమ్మం, జనవరి 17 : రాష్ట్ర మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ శుక్రవారం ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నగరంలోని గొల్లగూడెం ఈద్గాలో నిర్వహించిన ఇస్తెమా కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం ప్రకాశ్ నగర్‌లో బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నాయకుడు నారపోగు వెంకటేష్ కుమార్తె, కుమారుడు నూతన వస్త్రలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారులను ఆశీర్వదించారు. బ్యాంక్‌కాలనీలో ఇటీవల మృతిచెందిన మారెడ్డి వెంకటనర్సయ్య నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. శ్రీనివాసనగర్‌లో బీఆర్ఎస్ నాయకుడు మిట్టపల్లి రవి ఇంటికి వెళ్లి తేనేటి విందును స్వీకరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, నాయకులు ఆర్‌జేసీ కృష్ణ, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, మైనార్టీ నాయకుడు తాజుద్దీన్, కార్పొరేటర్ కూరాకుల వలరాజు, సుధాకర్ పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు బోనకల్లు క్రీడాకారులు

కే.మధులత కే.జశ్వతి

బోనకల్లు, జనవరి 17: మహారాష్ట్రలో త్వరలో జరగబోయే జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు బోనకల్లు క్రీడాకారులు ఎంపికయ్యారు. హైదరాబాద్ ఈసీఐఎల్ ఏఎస్ రావునగర్‌లో ఈ నెల 14, 15, 16 తేదీల్లో జరిగిన శిక్షణ, తుది ఎంపికల్లో బోనకల్లుకు చెందిన కే.మధులత, కే.జశ్వతి జాతీయస్థాయికి అర్హత సాధించారు. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో త్వరలో జరిగే 69వ జాతీయస్థాయి పోటీల్లో వీరు ఆడనున్నారు. వీరు బోనకల్లులోని టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ (మధిర)లో ఇంటర్ చదువుతున్నారు. గతంలోనూ వీరు పలు రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి పోటీల్లో పాల్గొన్నారు. వీరి ఎంపిక పట్ల ప్రిన్సిపాల్ పద్మావతి, పీఈటీ లు సంధ్యారాణి, కళావతి, అధ్యాపకులు, కోచ్ అమరేషు లింగయ్య, జిల్లా అసోసియేషన్ కార్యదర్శి బొంతు శ్రీనివాసరావు హర్షం వ్యక్తం చేశారు.

'తీర్థాల-బ్రాహ్మణపల్లి' రోడ్డు పనులు నిలిపివేయాలి

రఘునాథపాలెం/ఖమ్మం రూరల్, జనవరి 17: జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా తీర్థాల-బ్రాహ్మణపల్లి మధ్య రోడ్డు పనులను నిలిపివేయాలని కోరుతూ రైతులు శుక్రవారం ఖమ్మం ఆర్డీవో గరిడి నర్సింహారావును కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఆయా ప్రాంతాల్లోని భూ ములపై హైకోర్టులో కేసు నడుస్తున్న విషయాన్ని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. హైకోర్టు తీర్పు వచ్చే వరకు పనులను నిలుపుదల చేయాలని కోరారు. వినతి అందజేసిన వారిలో రైతులు నాగండ్ల శ్రీధర్, ప్రతాపనేని వెంవకటేశ్వర్లు, శ్రీధర్, రంగారావు, వేములపల్లి సుధీర్, పాపిని వెంకటేశ్వరరావు, శ్రీను, ప్రసాద్, బోజడ్ల వెంకటయ్య, జాటోతు రవి, భూక్యా రామ్మూర్తి ఉన్నారు.

సైబర్ మోసం.. రూ.50 వేలు మాయం..

మధిర (చింతకాని), జనవరి 17: చింతకాని మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన కూరాకుల ఉదయ్ సైబర్ మోసానికి గురై రూ.50 వేలు కోల్పోయాడు. ఈ మేరకు స్థానిక పోలీసుస్టేషన్‌లో శుక్రవారం ఫిర్యాదు చేశాడు. ఎస్సై నాగుల్‌మీరా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఫిర్యాదు ప్రకారం.. ఉదయ్ సెల్‌ఫోన్‌కు ఇటీవల ఓ మెసేజ్ వచ్చింది. దాని ద్వారా ఆన్‌లైన్ బ్యాంకింగ్ నుంచి రూ.50 వేల నగదు సైబర్ నేరగాళ్ల ఖాతాకు బదిలీ అయింది.

17 ఏళ్ల బాలిక అదృశ్యం

మధిర (చింతకాని), జనవరి 17: చింతకాని మండలంలోని ఓ గ్రామానికి చెందిన 17 ఏళ్ల బాలిక అదృశ్యమైనట్లు బాలిక తల్లి శుక్రవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఏఎంసీ మాజీ డైరెక్టర్ మృతి

తిరుమలాయపాలెం, జనవరి 17: ఖమ్మం ఏఎంసీ మాజీ డైరెక్టర్ గద్దల వెంకటయ్య (75) శుక్రవారం మరణించాడు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆయన చికిత్సపొందుతున్నాడు. ఈ క్రమంలో శుక్రవారం మృతిచెందాడు. అయన మృతి పట్ల ప్రజాప్రతినిధులు, ప్రముఖులు చావా శివరామకృష్ణ, రామసహాయం నరేశ్ రెడ్డి, బెల్లం శ్రీనివాసరావు, బత్తుల రవి సంతాపం వ్యక్తం చేశారు.

'టీవీఎం ప్రభుత్వ పాఠశాలలోనే నవోదయ పరీక్ష కేంద్రం'

మధిర, జనవరి 17: మధిర టీవీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శనివారం నిర్వహించనున్న జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష కోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎంఈవో ప్రభాకర్ శుక్రవారం తెలిపారు. టీవీఎం పరీక్ష కేంద్రంలో 155 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కానున్నట్లు చెప్పారు. విద్యార్థులు హాల్ టికెట్‌లో పరీక్ష సెంటర్ టీవీఎం గర్ల్స్ హైస్కూల్‌గా ఉన్నప్పటికీ మధిర మెయిన్‌రోడ్డులోని టీవీఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మాత్రమే పరీక్ష కేంద్రం ఉందని అన్నారు. విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి గంట ముందుగానే చేరుకోవాలని కోరారు. అడ్మిట్ కార్డుతోపాటు ఆధార్ కార్డు కూడా వెంట తీసుకురావాలని సూచించారు.

క్లినికల్ శిక్షణకు దరఖాస్తుల ఆహ్వానం

ఖమ్మం అర్బన్, జనవరి 17 : ఇంటర్మీడియట్ ఎంఎల్‌టీ ఒకేషనల్ కోర్సుల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు ఒక సంవత్సరం క్లినికల్ అప్రెంటిస్‌షిప్ శిక్షణ కోసం రూ.వెయ్యి చెల్లించి దరఖాస్తులు చెల్లించాలని డీఐఈవో రవిబాబు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 25వ తేదీలోగా కలెక్టరేట్‌లోని డీఐఈవో కార్యాలయంలో అందజేయాలని సూచించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

* I, **KANAK RATNA BAI** CHANGED MY NAME AS **POTNURI MARIYAMMA,** W/O. POTNURI SURYA NARAYANA, R/O. H.NO. 3-1-33, VIDYANAGAR COLONY, CHUNCHUPALLI MANDAL, KOTHAGUDEM TOWN, BHADRADRI KOTHAGUDEM DIST. TELANGANA STATE - 507 101.
KMM-

*I, **POTNURI RAMANA** CHANGED MY NAME AS **POTNURI VENKATARAMANA,** W/O. POTNURI VARAPRASAD, R/O. H.NO. 3-1-33, VIDYANAGAR COLONY, CHUNCHUPALLI MANDAL, KOTHAGUDEM TOWN, BHADRADRI KOTHAGUDEM DIST. TELANGANA STATE - 507 101.
KMM-

**CHANGE O